పత్రికా ప్రకటన తేది.20-11-2018

సులభతర వాణిజ్యం Business Reforms Action Plan -2019 లో 80 Action Points సంబంధించి వివిధ శాఖల్లో అందుతున్న ఆన్ లైన్ సేవలపై వినియోగదారులు, వాణిజ్యవర్గాల నుండి అభిప్రాయ సేకరణ పై తగు వ్యూహాన్ని సిద్దంచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు.

మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలకు సంబంధించి 80 Action Points Feed back కు సంబంధించి సంబంధిత శాఖలు తీసుకోవలసిన చర్యలపై సి.యస్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సి.యస్ మాట్లాడుతూ 80 Action Points కు సంబంధించి చేపట్టే అభిప్రాయ సేకరణ పై ప్రత్యేక వ్యూహాన్ని సిద్దం చేసుకోవాలన్నారు. అభిప్రాయ సేకరణ కీలకమైన అంశం అని దీని ఆధారంగానే ర్యాంకింగ్ లు ఉంటాయని సి.యస్ అన్నారు. పరిశ్రమలు, వాణిజ్యవర్గాల నుండి అందిన Feed back ఆధారంగానే 2019 లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అసెస్ చేస్తుందన్నారు. అన్ని శాఖలకు ఉపయోగపడే కామన్ ప్రోఫార్మా ను తయారు చేయాలన్నారు. చేపట్టిన సంస్కరణలను ఎక్కువ మంది వినియోగించేలా చూడాలన్నారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ మిశ్రా, రెవెన్యూ శాఖ (CT & Excise) ముఖ్య కార్యదర్శి శ్రీ సోమేష్ కుమార్ , పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రాజీవ్ త్రివేది, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశాంక్ గోయల్, పౌర సరఫరాల శాఖ కమీషనర్ శ్రీ అకున్ సబర్వాల్ , పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ , లా సెక్రటరీ శ్రీ నిరంజన్ రావు, పరిశ్రమల శాఖ కమీషనర్ శ్రీ నదీమ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

-----------------------------------------------------------------

జారీ చేసినవారు, కమీషనర్ సమాచార పౌరసంబంధాల శాఖ,తెలంగాణ ప్రభుత్వం.